RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 302 పేజీలు : 6 వెల: రూ : 2 శుక్రవారం , 22 - మార్చి 2024

## రష్యా - ఉక్రెయిన్ వివాద పరిష్కారానికి భారత్ పూర్తి మద్దతు : ప్రధాని మోదీ



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఇరు దేశాధినేతలతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రధాని మోదీని లోక్‌సభ ఎన్నికల తర్వాత తమ దేశాల్లో పర్యటించాలని ఆహ్వానించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, వారి ఆహ్వానాన్ని మోదీ అంగీకరించారా..? లేదా..? అన్నదానిపై స్పష్టత లేదు. ఇక ప్రధాని మోదీ చివరిసారిగా 2018లో రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే. ముందుగా పుతిన్‌తో మాట్లాడిన మోదీ.. ఇటీవలే జరిగిన ఆ దేశ అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి గెలుపొంది అత్యున్నత పదవి చేపట్టినందుకు ముందుగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఉక్రెయిన్‌తో వివాద పరిష్కారానికి చర్చలు, దౌత్యపరమైన చర్యలే మేలని సూచించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. భవిష్యత్తులో ఇరు దేశాల బంధం మరింత బలపడాలని, కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నాయి.అదేవిధంగా భారత్-ఉక్రెయిన్ బంధం బలోపేతం చేయడంపై అధ్యక్షుడు జెలెన్‌స్కీతో మోదీ చర్చించారు. ప్రస్తుతం యుద్ధం ముగింపునకు, శాంతిస్థాపనకు తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. యుద్ధం నేపథ్యంలో ప్రజల అవసరాల మేరకు భారత్ మానవతాసాయం కొనసాగిస్తుందని హామీ ఇచ్చినట్టు తెలిసింది. రష్యా-ఉక్రెయిన్ వివాదం వీలైనంత త్వరగా శాంతియుతంగా పరిష్కారం అయ్యేలా జరిగే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఈ సందర్భంగా మోదీ హామీ ఇచ్చినట్లు సమాచారం.

## తెలంగాణ పాలిసెట్ 2024 పరీక్ష వాయిదా..




హైదరాబాద్, మార్చి 21: తెలంగాణలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ వివిధ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించనున్న పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పాలిసెట్) 2024 పరీక్ష వాయిదా పడింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. మే 17న పరీక్ష జరగాల్సి ఉంది. తాజా పరిణామంతో మే 24న నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ, శిక్షణ మండలి కార్యదర్శి ఏ పుల్లయ్య ఓ ప్రకటనలో తెలిపారు. కాగా లోక్‌సభ ఎన్నికలు దేశవ్యాప్తంగా 7 దశల్లో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. ప్రస్తుతం నామినేషన్లు జరుగుతున్నాయి. ఇక తెలంగాణలో నాలుగో విడుతలో పార్లమెంటరీ ఎన్నికలు జరుగనున్నాయి. నాలుగో విడుత ఎన్నికలు మే 13వ తేదీన జరుగనున్నాయి. అందుకు ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగనుంది. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఏప్రిల్ 29వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది.

## హైలైట్స్

### తెలుగు రాష్ట్రాల్లో పిడుగులతో వర్షాలు.. లేటెస్ట్ వెదర్ రిపోర్ట్



తెలుగు రాష్ట్రాల్లో మరో రెండ్రోజులు వర్షాలు తప్పవంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాలపై ద్రోణి, ఆవర్తనం కొనసాగుతోంది. ద్రోణి ప్రభావంతో ఇప్పటికే తెలుగురాష్ట్రాల్లో వర్షాలు పడుతున్నాయి. ఈ సీజన్ లో మార్చి నెల ఆరంభంలోనే మండుతున్న వేసవి నుండి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కాస్త ఉపశమనం కలిగించినప్పటికీ, పంట చేతికి వచ్చే సమయంలో కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు మాత్రం ఆందోళన పడుతున్నారు. రెండు రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షం కురిస్తోంది.. బుధవారం కూడా గాలులు వీస్తూ పిడుగులు కూడా పడ్డాయి. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతం కావడంతో చిరు జల్లులే పడతాయని భావించారు. కానీ మధ్యాహ్నం నుంచి ఉరుములు మొదలయ్యాయి. అనేక చోట్ల భారీ వర్షం పడింది. కొన్ని ప్రాంతాల్లో పిడుగులు ప్రజలను భయపెట్టాయి. అయితే రానున్న రెండురోజులూ ఓ మోస్తరు నుంచి భారీ వాన పడే అవకాశం ఉందని. పలు చోట్ల పిడుగులు పడే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది వాతావరణ శాఖ.అటు తెలంగాణలోనూ ద్రోణి ప్రభావం కనిపిస్తోంది. ఇప్పటికే అనేక జిల్లాలలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి.దీంతో అన్నదాతలు పంటలు కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు..ఉత్తర తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వడగళ్ల వాన కురిసింది. ఫలితంగా పంటల నష్టం వాటిల్లింది. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు తీరనినష్టాన్ని మిగుల్చుతున్నాయని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.ఇక తెలంగాణలో చూస్తే ఇవాళ, రేపు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిసి అన్నదాతలు ఆందోళన పడుతున్నారు.

# దేశ చరిత్రలోనే నెవర్ బిఫోర్..



### కేటీఆర్ ఇంట్రెస్టింగ్ ట్వీట్

దశాబ్దాల పాటు ధ్వంసమైన అడవులను కంటికి రెప్పలా కాపాడిన దార్శనికుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో ఆగమైన అడవి సంపద చుట్టూ అందమైన పచ్చని పందిరి అల్లిన ప్రకృతి ప్రేమికుడు కేసీఆర్ అని ప్రశంసించారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వం రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు చేసిన కృషిని ట్విట్టర్ (ఎక్స్) వేదికగా వివరించారు. ఆనాడు తెలంగాణలో హరితహారం మహోద్యమంలా సాగిందని.. 230 కోట్ల మొక్కలు నాటాలన్న సంకల్పంతో ముందుకెళ్లామని కేటీఆర్ సూచించారు. అది ప్రపంచ చరిత్రలోనే మూడో అతిపెద్ద మానవ ప్రయత్నమని పేర్కొన్నారు. సుమారు 15 వేల నర్సరీల పెంపకం మహాయజ్ఞంలో సరికొత్త అధ్యాయమని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రీన్ కవర్ 8 శాతం పెరిగిందని.. అది దేశ చరిత్రలోనే నెవర్ బిఫోర్ అని తెలిపారు. తెలంగాణ పునర్నిర్మాణం అంటే.. ప్రజల బతుకుచిత్రాన్ని మార్చడమే కాదు.. చిక్కశల్యమైన అడవులను.. సకల జీవరాశులను సంరక్షించడమని.. నలుదిశలా చాటిచెప్పిన నాయకత్వం మనది పేర్కొన్నారు.

## రోగికి పంది కిడ్నీ మార్పిడి..



### ప్రపంచంలోనే తొలిసారి

వాషింగ్టన్: ఒక రోగికి పంది కిడ్నీ మార్పిడి చేశారు. ప్రపంచంలో తొలిసారి నిర్వహించిన ఈ సర్జరీ విజయవంతమైనట్లు వైద్యులు తెలిపారు. అమెరికాలో ఈ సంఘటన జరిగింది. ఒక రోగికి పంది కిడ్నీని విజయవంతంగా మార్పిడి చేసినట్లు మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ గురువారం తెలిపింది. కిడ్నీలు ఫెయిల్ అయిన 62 ఏళ్ల రోగికి శనివారం నాలుగు గంటలపాటు ఆపరేషన్ చేసి పంది కిడ్నీని అమర్చినట్లు పేర్కొంది. ఆ వ్యక్తి కోలుకుంటున్నాడని మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ వెల్లడించింది.

## వారం రోజుల పరిధిలో రెండు చిరుతలు మృతి.. అటవీ శాఖ అప్రమత్తం.



కర్నూలు జిల్లా ఆదోని మండలం కుప్పగల్ గ్రామంలోని జాలిమంచి, ఆదోని రణ మండల, కొండ ఎల్లమ్మ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తోందని గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీనిపై స్పందించిన అటవీశాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి వచ్చారు. గ్రామ శివారు ప్రాంతంలో చిరుత పులి ఆనవాలు సేకరించి పరిశీలిస్తున్నారు. ఆదోని, కోసిగి మండలాల్లో చిరుత పులి కనిపించిన దాఖలాలు ఉన్నాయంటున్నారు స్థానికులు.

## కేంద్రానికి 'సుప్రీం' షాక్..!



### ఫ్యాక్ట్ చెక్ యూనిట్ నోటిఫికేషన్‌పై స్టే..!

ఫ్యాక్ట్ చెక్ యూనిట్ అమలు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఐటీ (సవరణ) చట్టం కింద ఫ్యాక్ట్ చెక్ యూనిట్ నిబంధనలను అమలు చేయడానికి కేంద్రం బుధవారం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఐటీ సవరణ చట్టం 2023 నిబంధనలను సవాల్ చేస్తూ బాంబే హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే, ఈ పిటిషన్లపై విచారణ జరిపిన బాంబే హైకోర్టు స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. హైకోర్టు నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయగా జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం బాంబే హైకోర్టు తీర్పును పక్కన పెట్టింది. అయితే, బాంబే హైకోర్టు ముందుకు వచ్చిన ప్రశ్నలను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం వదంతులు, తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకుండా వాటిని అరికట్టేందుకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పరిధిలో ఓ ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీన్ని సవాల్ చేస్తూ స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా, న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ అండ్ డిజిటల్ అసోసియేషన్, అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మ్యాగజైన్స్ బాంబే హైకోర్టును ఆశ్రయించాయి. ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ఏర్పాటును అడ్డుకోవాలని కోరారు. ఐటీ సవరణ చట్టంలోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన పిటిషనర్లు వాదించారు. మీడియా స్వేచ్ఛకు విరుద్ధమని.. వార్తలను నిర్ణయించే అధికారం ప్రభుత్వం చేతుల్లోకి వెళ్తుందని ఎడిటర్స్ గిల్డ్ ఆందోళన వ్యక్తం చేసింది. బాంబే హైకోర్టులోని ముగ్గురు న్యాయమూర్తులు జస్టిస్ జీఎస్ పటేల్, జస్టిస్ నీలా గోఖలే, జస్టిస్ చందూర్కర్ ధర్మాసనం ధర్మాసనం ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను నిషేధించడంపై ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. యూనిట్ ఏర్పాటుపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ప్రస్తుతం కేసు ఇంకా విచారణలో ఉండగా.. పిటిషన్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ విషయం సుప్రీంకోర్టుకు వెళ్లగా.. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపి.. హైకోర్టు ఆదేశాలను పక్కనపెట్టింది.

## కాంగ్రెస్ రెండో జాబితా విడుదల..



### మల్కాజ్‌గిరి నియోజకవర్గం నుంచి పోటీలో ఎవరంటే..?

లోక్‌సభ ఎన్నికల కోసం ఏఐసీసీ అభ్యర్థులను ప్రకటించింది. రెండో జాబితాలో ఐదు పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. పెద్దపల్లి (ఎస్సీ) గడ్డం వంశీకృష్ణ, మల్కాజ్‌గిరి స్థానానికి సునీత మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, చేవేళ్ల నుంచి రంజిత్‌రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి మల్లు రవి పేర్లను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. తొలి జాబితాలో నాలుగు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే.జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, నల్గొండ నుంచి కుందూర్ రఘువీర్, మహబూబ్‌నగర్ చల్లా వంశీచందర్, మహబూబాబాద్ (ఎస్టీ) బలరాం నాయక్‌ను అభ్యర్థులుగా ప్రకటించింది. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు ఇప్పటి వరకు కాంగ్రెస్ 8 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. కరీంనగర్, ఖమ్మం, మెదక్, వరంగల్, భువనగిరి, ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్



హైదరాబాద్ : రూ. 10 వేలు లంచం తీసుకుంటూ తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ ఏసీబీకి పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా తూనికలు, కొలత శాఖ ఇన్‌స్పెక్టర్ ఉమారాణి వ్యాలిడిటీ సర్టిఫికెట్ చేయడానికి లచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు గిరిధర్‌రావు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు గురువారం లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్



ఉప్పల్, మార్చి 21 ( వాస్తవ తెలంగాణ): ప్రభుత్వ ప్రధాన సలహాదారు, (సీఎం ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని గడ్డం రవికుమార్ కు సూచించారు. అనంతరం గడ్డం రవికుమార్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని ముఖ్యంగా మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిని గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయని కాంగ్రెస్ పార్టీకి జరగబోయే పార్లమెంటరీ ఎన్నికల్లో 17 స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

# మల్కాజ్గిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందజేస్తాం





**- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రావణ్ కుమార్ రెడ్డి**

**రామంతపూర్, మార్చి 21( వాస్తవ తెలంగాణ ):** మల్కాజిగిరి పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రావణ్ కుమార్ రెడ్డి కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ని అధిష్టాన వర్గం నిర్ణయించే అభ్యర్థిని వారిని గెలిపించాలని సూచించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయించే అభ్యర్థి గెలుపు కోసం శేషకుల కృషి చేస్తానని వెల్లడించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నిరంతరం చేస్తారని పేర్కొన్నారు. అందుకోసం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ నేతలు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందజేస్తామని స్పష్టం చేశారు.

# ప్రజా దర్బార్ కు వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి: పరమేశ్వర్ రెడ్డి





**-జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు గారి దృష్టికి ప్రజా దర్బార్ విజ్ఞప్తులను తీసుకెళ్లిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, మార్చి 21( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ నియోజకవర్గంలో స్థానిక సమస్యలపై నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్ కు విశేష స్పందన లభిస్తుంది. ప్రజా దర్బార్ కు వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్టుగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా దర్బార్లో వచ్చిన విజ్ఞప్తులను జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మంత్రిని పరమేశ్వర్ రెడ్డి కోరారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని పరమ-ేశ్వర్ రెడ్డి తెలిపారు.

# మల్కాజిగిరి పార్లమెంట్ లో మనదే విజయం :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





ఉప్పల్, మార్చి 21( వాస్తవ తెలంగాణ ): నేను సీఎంగా ఇప్పుడు ఇక్కడ మాట్లాడగలుగుతున్నానంటే. ఆ గొప్పతనం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులదేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు నాయకులు అమ్ముడుపోయినా కార్యకర్తలు భుజాలపై మోసి గెలిపించి నన్ను ఢిల్లీకి పంపించారని గుర్తు చేశారు. గురువారం మల్కాజిగిరి పార్లమెంటు ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి గారు విచ్చేసి మాట్లాడారు. ఈ సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మల్కాజిగిరి లోక్ సభ పరిధిలో

2,964 బూత్ లలో ప్రతీ బూత్ లో ఒక సైనికుడిలా కార్యకర్తలు పనిచేశారని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అన్నారు.దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి పార్లమెంటు తెలిపారు. నాటి మల్కాజిగిరి గెలుపు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందన్నారు. కేసీఆర్ పతనం 2019 మల్కాజిగిరి పార్లమెంట్ నుంచే మొదలైందన్నారు.వందరోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10లక్షలకు పెంపు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసుకుంటున్నాం. మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిది. మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంఖుస్థాపన చేసునుకున్నాం.మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా. జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్య తీరాలన్నా. కాంగ్రెస్ ను గెలిపించుకోవాలి. తెలంగాణ రాష్ట్రమంతా తుఫాను వచ్చినట్లు గెలిచినా మల్కాజిగిరి పార్లమెంట్ లో ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 4 స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేది.అందుకే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి. అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మనకు అవకాశం వచ్చింది. పార్లమెంట్ తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలి.హోలీ పండగలోగా అధిష్టానం అభ్యర్థులను ప్రకటిస్తుంది. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగసా-్వములను చేసే బాధ్యత నాది. మనకుబలమైన నాయకత్వం ఉంది. సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసిన అభ్యర్థులు ఒక ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకోవాలి.వారికి పోలింగ్ బూత్ ల వారీగా పని విభజన చేసుకుని సమీక్ష చేసుకోవాలి. రేపు సాయంత్రం కంటోన్మెంట్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవాలి.ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీ బాట పట్టాల్సిందే.ప్రణాళికబద్ధంగా ప్రచారం నిర్వహించుకోవాలి. మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతా అనుసరించేలా నిర్వహించాలి. ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకం మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థిది కాదు. ముఖ్యమంత్రిది..నా బలం.. నా బలగం మీరే. ఎట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్

# లక్ష్మి నారాయణ కాలనీ డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి కి వినతిపత్రం అందజేసిన కాలనీ వాసులు





ఉప్పల్, మార్చి 21 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ డివిజన్, లక్ష్మి నారాయణ కాలనీ లో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉండటం వల్ల మురుగునీరు ఇంట్లోకి వచ్చి జనాలు అరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని వారి సమస్యలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి తెలియజేసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా డ్రై-నేజ్ సమస్యలను పరిష్కరిస్తామని ,సంబంధిత అధికారులతో మాట్లాడి అ సమస్యను పరిస్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు పాయసం గొపాల్ ,బోడ్డు రవిందర్ ,యాదగిరి యాదవ్ ,శివ రెడ్డి ,శివకుమార్ ,రాఘవేందర్ తదితరులు పాల్గోన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి





**సైనిక్ పురి, మార్చి 21( వాస్తవ తెలంగాణ ):** ఏ ఎస్ రావు నగర్ లోని జామా మస్జిద్ ఏ మహుమ్మదీయ లో లయన్ మహమ్మద్ రియాజ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ముస్లిం సోదరులు ముఫై రోజులు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ ఎంతో నిష్టగా రంజాన్ మాసాన్ని జరూపుపుకుంటారని ముస్లిం సోదర సోదరీ మనులందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, సెక్రటరీ కుమారస్వామి, ఎస్ ఏ రహీమ్, రాజీ రెడ్డి, భాషా, కరీం, అబ్దుల్ ఘనీ, బషీర్, హాఫీజ్ మహమ్మద్ ఇక్బాల్, నాజుద్దీన్, బి యెన్ ఖాన్, మహమ్మద్ ఘౌసుద్దీన్ కాలనీ ప్రెసిడెంట్ తిలక్, సెక్రటరీ సోమయ్య చారి, రాజమల్లు, లయన్ నాగన్న, లయన్ రాజు, లయన్ నాగేంద్ర ప్రసాద్ మరియు కాలనీ వాసులు మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేతకి సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న సంగారెడ్డి డీఈఓ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :జైరాబాద్ నియోజకవర్గం లోని వెలసిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు గురువారం దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు వెంకటేశ్వర్లకు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ ఆలయ పూజారులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలివ్వడం ఖాయం



**-ఎన్నికల తర్వాత ప్రక్రియ ప్రారంభిస్తాం**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్, మార్చి 21( వాస్తవ తెలంగాణ ):** అర్హులైన జర్నలిస్టులందరికీ ఏడాది లోపు ఇండ్లు లేదా ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత దీనిపై పూర్తి సమీక్ష జరిపి ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. గురువారం గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి తమ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పదేళ్లుగా జర్నలిస్టులు అన్యాయానికి గుర-య్యారని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు లేదా ఇండ్లు ఇవ్వడానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలను ఏకతాటిపై తీసుకువచ్చి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ పరిధిలో ఎన్ని జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ్రేటర్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్యను అడిగి తెలుసుకున్నారు. పాత సొసైటీలతో పాటు కొన్ని కొత్తగా ఏర్పడిన సొసైటీలు కూడా ఉన్నాయని వివరించారు. తమ సొసైటీ 2008లో ఏర్పడిందని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని దాదాపు నలభై ఏళ్ళకు పైబడి జర్నలిస్టుగా పని చేస్తున్న దాదాపు 1200 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ సొసైటీలో సభ్యులుగా ఉన్నారని మంత్రికి తెలిపారు. జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళస్థలాలే తప్ప ఆ తర్వాత ఏ ప్రభుత్వం ఇవ్వలేదని సొసైటీ ప్రతినిధులు అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత జర్నలిస్టుల ఇళ్ళస్థలాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రూట్ మ్యాప్ తయారు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.



# వైసీపీ రూరల్ అభ్యర్థి ఆదాలకు కాకుపల్లి గ్రామస్తులు మద్దత్తు.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని రూరల్ మండలం కాకుపల్లి గ్రామానికి చెందిన ఆ గ్రామస్తులు గురువారం నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని కలసి తమ సంపూర్ణ మద్దత్తును ప్రకటించారు. తమ గ్రామం నుండి ఒకరిద్దరు వెళ్లినా గ్రామమంతా వైఎస్ఆర్ సీపీకి అండగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి కి సంపూర్ణ మద్దత్తు ఇస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి కాకుపల్లి గ్రామస్తులు తెలియజేశారు. తనకు మద్దతు ప్రకటించిన కాకుపల్లి గ్రామస్తులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఆ గ్రామస్తులకు ఎటువంటి సమస్య వచ్చిన తాను ముందుండి అన్ని విధానాలైనా సహాయసకారాలను అందిస్తానని ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ



సునీల్ రెడ్డి, జిల్లా వైసీపీ యువజన విభాగం నాయకులు శేషు గౌడ్, కాకుపల్లి గ్రామ వైసిపి నాయకులు కలివెల రమణయ్య తదితరులు ఉన్నారు.



నెల్లూరు రూరల్ లో ఆదాల వర్సెస్ కోటంరెడ్డి:
అందరి చూపు నెల్లూరు రూరల్ వైపే

# నువ్వా నేనా?

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ ):నియోజకవర్గాల పునః ర్విభజనలో భాగంగా 2009లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఏర్పడింది. అందులో భాగంగా నెల్లూరు, సర్వేపల్లి, రాపూర్ నియోజకవర్గాల్లోని ప్రాంతాలను కలుపుకొని కొత్తగా ఈ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసారు . నెల్లూరు నగరంతో పాటు రూ-రల్ మండలంలోని పంచాయతీలోనూ ఈ నియోజకవర్గం విస్తరించి ఉంది. ఉద్యోగులు, వ్యాపారులు, కూలీలు, రైతులు ఎక్కువగా ఈ నియోజకవర్గంలో ఉన్నారు. ప్రస్తుతం జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త ఇప్పటివరకు ప్రత్యక్ష రాజకీయాల్లో ఓటమి ఎరుగని నాయకుడు నిన్నటివరకు నెల్లూరు పార్లమెంట్ మెంబరుగా ఉన్నటువంటి వ్యక్తి ఆదాల ప్రభాకర్ రెడ్డి అధికార పార్టీ వై ఎస్ఆర్సిపి తరుపున రూరల్ అభ్యర్థిగా బరిలో ఉండగా సిట్టింగ్ శాసనసభ్యులు 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్సి పి టికెట్ పై గెలుపొంది సంవత్సరం కిందట ఆ పార్టీ పై తిరగబడి పార్టీ సస్పెండ్ చేసిన అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరి ఈ ఎన్నికల్లో టిడిపి తరుపున బరిలో ఉన్నారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని జిల్లాలోని ప్రజలంతా ఆసక్తికరంగా ఈ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారా అని చర్చించుకుంటున్నారు. జరగబోయే ఈ ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పది నియోజకవర్గాల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రసవత్తరమైన పోటీ జరగనుంది. ఎన్నికలకు నగారా మోగింది ఇరు పార్టీలు అభ్యర్థులను ఖరారు చేసారు. నామినేషన్ కూడా ఇంకా వే-యలేదు ఇప్పటికే నువ్వా నేనా అని తలపడుతున్నారు. ఇరు పార్టీలనుండి రాజకీయ చేరికలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇక పోతే 2009లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున ఆనం వివేకానంద రెడ్డి విజయం సాధించారు. ఆ తరువాత 2014, 2019లో వై సి పి తరుపున కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజయం సాధించారు. జిల్లా నలుమూలలనుంచి అనేకమంది నెల్లూరుకి వచ్చి రూరల్ నియోజకవర్గ పరిధిలో స్థిరపడ్డారు దీంతో ఈ నియోజకవర్గంలో రాజకీయ చైతన్యం ఎక్కువగా కనిపిస్తుంది. ప్రస-్తతం రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన శ్రీధర్ రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి చేయలేదన్న విమర్శ ప్రజల్లో ఉంది. ఎంపీ గా ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డి గత ఎన్నికల్లో టి డి పి రూరల్ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించి ఆ పార్టీ తరుపున విస్తృతంగా ప్రచారం కూడా చేశారు. చివరి నిమిషంలో ఆ పార్టీకి గుడ్ బై చెప్పి వైఎస్ఆర్సి పి లో చేరి పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. ఇప్పుడు అదే పార్టీ నుంచి రూరల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పరిచయాలు ఉన్నప్పటికీ అటుపక్క వైఎస్ ఆర్సి పి తరుపున రెండు పర్యాయములు ఎమ్మెల్యే గా గెలిచి ఇప్పుడు టిడిపి తరుపున బరిలో ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఇద్దరు హేమాహేమీల మధ్య ఎన్నికలు రసవత్తరంగా జరగనున్నాయి. నెల్లూరు రూరల్ ప్రజలు ఎవరు అభ్యర్థిని గెలిపించుకుంటారో కాలమే నిర్ణయించాలి మరి.



# 34వ డివిజన్లో ప్రతిపక్షాలకు భారీ షాక్

రూరల్లో వైసీపీలోకి ఆగని వలసల జోరు
ఆదాల నాయకత్వంపై పెరుగుతున్న నమ్మకం.



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): ఎన్నికలు సమయం సమీపిస్తున్న కొలది నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ సీపీ పార్టీకి మరింత బలం చేకూరుతుంది. రోజు-రోజుకు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుంది. అన్ని వర్గాల ప్రజలు రూ-రల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలపై విశ్వాసం ప్రకటిస్తూ తమ సంపూర్ణ మద్దత్తును ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 34 వ డివిజన్ కు చెందిన 100 మంది టీడీపీ-బీజేపీ-జనసేన యువకులు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైస్సార్సీపీలో ఆ డివిజన్ ఇన్చార్జి షేక్ రియాజ్ సహకారంతో యువ నాయకులు మున్నా ఆధ్వర్యంలో టిడిపి నుంచి షేక్ జిలాని, శాంతారావు, బిజెపి నుండి పెంచలయ్య



తదితరుల తోపాటు చెందిన 100 మంది యూత్ వైసీపీ కండువా కప్పుకున్నారు. అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు స్వస్తి పలికి వైసీపీలో చేరిన ప్రతి ఒక్కరుని అభినందిస్తూ పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని నెల్లూరు వైఎస్ఆర్సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని వారికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా కొన్నంత అండగా ఉంటానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# ఆర్యవైశ్య నాయకులతో ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.

అభివృద్ధికి సహకారం అందించండి.





ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):రానున్న ప్రభుత్వంలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేసే ప్రణాళికలను సిద్ధం చేసుకుని ఉన్నామని, ఆ అభివృద్ధి చేయాలంటే అధికారం తప్పనిసరిగా ఉండాలని, దానికి మీరందరూ తప్పక సహకరించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.గురువారం ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ తో కలసి పట్టణంలోని ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మూడు జాతీయ రహదారులు, రెండు పోర్టులు ఆత్మకూరు నియోజకవర్గానికి అనుసంధానం కావడంతో రానున్న రోజుల్లో అభివృద్ధి మరింత వేగవంతమవతుందని, ఇందుకోసం ప్రతి ఒక్కరి మన ప్రాంతాన్ని అభివృది చేసుకునేందుకు సహకరించాలన్నారు. గతంలో కూడా ఈ విషయాన్ని మీతో చర్చించడం జరిగిందని, ఆత్మకూరు మున్సిపాలిటిని ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని అభివృద్ధి చేసేందుకు గతంలోనే ఒక సర్వే టీం సహకారంతో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే మౌళిక వసతుల గురించి పరిశీలించడం జరిగిందని, వారు తెలిపిన ప్రతిపాదనల మేరకు అభివృద్ధి చేస్తామని అన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక్కొ గ్రామాన్ని పైలెట్ ప్రా-జెక్టుగా ఎంచుకుని అన్ని రకాల మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ సహకారానికి తోడు ప్రైవేట్ భాగస్వామ్యంతో వీటన్నింటిని పూర్తి చేస్తామని అన్నారు. వీటన్నింటిని పూర్తిచేసేందుకు మీ వంతు కూడా ప్రోత్సాహం అందించాలని, ప్రతి మూడు నెలలకోసారి మనమంతా సమావేశమవ్వాలని అన్నారు. ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ద్వారా పలు అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నామని, ఇందుకోసం ఇప్పటి వరకు ప్రతి పంచాయతీ, వార్డు వారిగా మెనిఫెస్టో సిద్ధం చేసుకుని ఉన్నామని, రాబోయే ఐదేళ్లలో ఆ ప్రాంతాలకు ఏం చేయబోతున్నామో ప్రజలకు వివరిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, సంక్షేమాన్ని అందించారని, ఆ సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు.అనంతరం వైఎస్సార్సీపీలో చేరిన పలువురిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఆయన వెంట నాయకులు ఉన్నారు.

# మెట్ట ప్రాంత అభ్యున్నతి మా బాధ్యత.

మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి.
సింగనపల్లి గ్రామస్తులతో రచ్చబండ సమావేశం.
ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట ప్రాంత నియోజకవర్గాల అభ్యున్నతి మా బాధ్యత అని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో రానున్న రోజుల్లో సోమశిల హైలెవల్ కెనాల్ పనులను పూర్తి చేసి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు.బుధవారం మర్రిపాడు మండలం సింగనపల్లి గ్రామంలో ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అందుతున్న సంక్షేమ పథకాల గురించి, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమాన్ని, గ్రామాలలో అభివృద్ధిని కళ్లారా చూపారని అన్నారు. ముఖ్యంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలను ఆయన మరణానంతరం ప్రతిపక్ష పార్టీలు నిర్వీర్యం చేస్తే వాటిన్నంటిని ప్రజల కోసం మళ్లీ అందుబాటులోకి తెచ్చి మరింతగా ప్రజలకు సేవలందించారని అన్నారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల రైతాంగం కోసం వెలిగొండ ప్రాజెక్ట్ ను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పూర్తి



చేశారని, ఈ ప్రాజెక్టు ద్వారా మూడు జిల్లాల్లో సుమారు ఐదు లక్షల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందుతుందని అన్నారు. అదే విధంగా ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట నియోజకవర్గాల రైతాంగం కోసం హైలెవల్ కెనాల్ పనులను కూడా పూర్తి చేయనున్నట్లు వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా తన కుమారుడు మేకపాటి విక్రమ్ రెడ్డి చేస్తున్న పనుల గురించి మాజీ ఎంపీ ప్రజలను అడిగి తెలుసుకుని, రానున్న ఎన్నికల్లో మళ్లీ విక్రమ్ రెడ్డిని ఆశీర్వదిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రితో ఉన్న సాన్నిహిత్యంతో అవసరమైన నిధులన్ని మంజూరు చేయించి అభివృద్ధి చేస్తారని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటి చేస్తున్న వీ విజయసాయిరెడ్డికి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలకు ప్రజలు రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

# అల్లంపాడు సచివాలయన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ మనోహర్ రాజ్.





మర్రిపాడు.(వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):మర్రిపాడు మండలం అల్లంపాడు సచివాలయన్ని గురువారం ఎంపీడీఓ మనోహర్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఆగ్రహించిన ఎంపిడిఓ అటెండెన్స్ రిజిస్టర్లో సిబ్బంది గైర్హాజరు పై గ్రీన్ ఇంకుతో కంప్లైంట్ రాసి సిబ్బందిని సంజాయిషీ కోరారు ఎంపీడీఓ మనోహర్ రాజ్ అల్లంపాడు సచివాలయం ఆకస్మిక తనిఖీతో మిగతా సచివాలయాల సిబ్బంది ఒక్కసారిగకల మేలుకున్నారు. మండలంలోని సచివాలయ సిబ్బంది విధులు పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్న ఎంపీడీఓ ఈ సందర్భంగా

# యునాని వైద్యం పై పెరుగుతున్న ఆసక్తి

ఉదయగిరి మార్చి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి ప్రాంత ప్రజలు యునాని వైద్యం పై ఆసక్తి పెంచుకుంటున్నారు. ఉదయగిరి లోని ప్రభుత్వ వైద్య శాలలో అంతర్భాగంగా ఉన్న ప్రభుత్వ ఆయుష్ యునాని వైద్యశాలలో అనేక రకాల వ్యాధులకు పరిష్కారం లభిస్తుంది. డాక్టర్ లేనప్పటికీ ఫార్మసిస్ట్ అందుబాటులో ఉండటం వలన రోగులకు వైద్య సేవలు లభిస్తున్నాయి. ఫార్మసిస్ట్ విప్లవ కుమారి మాట్లాడుతూ యునానిలో ఎన్నో రుగ్మతలకు పరిష్కారాలు లభిస్తా-యని ఉదయగిరి ప్రాంతంలో ఆస్తమా,పైల్స్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అంతే కాకుండా చర్మ వ్యాధులు, మహిళల సమస్యలు,మైగ్రేన్, గ్యాస్ ట్రబుల్, బలహీనత, సాధారణ నొప్పులు



లాంటి వాటికి యునాని వైద్యం లో చక్కటి పరిష్కారం ఉందని ఆమె తెలిపారు. ఇంకా ప్రజలు ఈ సేవలు పొందాలని ఆమె కోరారు.

# పోలిరెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి రామనారాయణ రెడ్డి

చేజర్ల మార్చి 21 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)మండలంలోని నూతక్కి వారి కండ్రిక గ్రామానికి చెందిన ఆనం కుటుంబానికి నమ్మకమైన వ్యక్తి తెలుగుదేశం పార్టీ నాయకులు మొప్పే పోలిరెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో ఆయన గృహంలో ఉండగా మాజీ మంత్రి ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి గురువారం ఆయన గృహానికి చేరుకొని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రామనారాయణరెడ్డిని చూడగానే పోలిరెడ్డి దుఃఖానికి లోనయ్యారు.ఆయన పరామర్శిస్తూ ధైర్యంగా ఉండాలని నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అనంతరం గాలిపాలెంకి చెందిన ఓరుగుంట సుబ్బా నాయుడు ఇటీవల మృతి చెందగా ఉత్తర క్రియలకు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించి వారి



కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరు కేశవ చౌదరి నారాయణరెడ్డి చీర్ల వెంకటేశ్వర్లు

# ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి-అభివృద్ధి చేసి చూపిస్తా..!

మహిళలకు ఆర్థిక స్వాతంత్రం తీసుకొస్తా..!
మా కార్యకర్తల జోలికొస్తే ప్రతి ఒక్కరి లెక్క తేలుస్తా..!
ఉదయగిరి ఆత్మీయ సమావేశంలో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని మహిళలకు ఆర్థిక స్వాతంత్రం తీసుకొస్తానని ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు.ఉదయగిరి మండల కేంద్రంలోని పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఉదయగిరి మండలం నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశం మరియు పరిచయ కార్యక్రమాన్ని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్ను బోయిన చంచల బాబు యాదవ్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ బయన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గత 40 సంవత్సరాలుగా ఇక్కడ పాతుకుపోయిన మేకపాటి కుటుంబం ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టి రాజకీయం చేస్తున్నారని అభివృద్ధి చేసింది మాత్రం శూన్యమన్నారు. త్రాగు సాగునీరు తీసుకొస్తామని చెప్పి రాజకీయాలు చేస్తున్నారు తప్ప ఆచరణ శూన్యమన్నారు. ఇక్కడ ఎన్నారైలే కాదు ఎన్ ఆర్ యు లు కూడా ఉన్నారన్నారు. పత్యధి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల తర్వాత కమిటీని ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చేస్తానని చెబుతున్నారని అంటే ఇంతకాలం ఏం చేశారని ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాల కాలం ముందు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశామని అంతకుముందే ఆరు నెలల కాలం 8 మండలాల్లో కావలసిన వనరుల గురించి సర్వే చేయించుకోవడం జరిగిందన్నారు. వాటి ఆధారంగానే ట్రస్టు ద్వారా 17 కార్యక్రమాలను ఏర్పాటు చేశ-ామన్నారు. సుమారు లక్ష మందిని కలుసుకోవడం జరిగిందన్నారు. 750 మంది కి పెళ్ళికానుకలు ఇచ్చామన్నారు. ఎంతోమంది అభాగ్యులను ఆదుకున్నామన్నారు. సుమారు 30 వేల మంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి విలువైన మందులు అందజేయడం జరిగిందన్నారు. ఎంతోమందిని గుండె సంబంధిత వ్యాధులనుండి కాపాడమన్నారు. అదేవిధంగా ప్రతిరోజు 600 నుండి 700 వరకు అన్నా క్యాంటీన్ ద్వారా వింజమూరులో ఆకలి తీరుస్తున్నామన్నారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఓడిపోతానని అర్థమై అర్థరహితమైన ఆరోపణలు పసలేని విమర్శలు చేస్తున్నారన్నారు. వీటిని క్రమశిక్షణ కలిగిన మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి కోట పై తెలుగుదేశం జెండా ఎగరవేస్తామని ఘంటా పదంగా చెపా-్రరు. టిడిపి అధికారంలోనికి రాగానే టిడిపి కార్యకర్తల జోలికి వచ్చిన వారి ప్రతి ఒక్కరి లెక్క తెలుస్తానని తెలిపారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. లేకుంటే రాష్ట్రం అధోగతి



పాలవుతుందని, టిడిపి నాయకులు కార్యకర్తలు తీవ్ర స్థాయిలో నష్టపోతారని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు ఎన్ డి ఏ ప్రభుత్వాన్ని కోరుకోవాలన్నారు. వచ్చే ప్రభుత్వం తెలుగుదేశం దే కాదని జనసేన బిజెపి తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదన్నారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడిఅభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు అందరికీ సుపరిచితులని ఈ ప్రాంతానికి ఆయన ఎంతో చేశారని ఫ్లోరైడ్ బారి నుండి ఎన్నో కుటుంబాలను కాపాడిన నేతగా ఆయన ప్రజల గుండెల్లో ఉన్నా రన్నారు. కనుక అటువంటి నాయకుడిని ఎంపీగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.కనుక వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సైకిల్ గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కాకర్ల సురేష్ సైకిల్ గుర్తుపై ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి ప్రతి ఒక్కరు నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ప్రార్థించారు. ముందుగా ఉదయగిరి ట్యాంక్ బండ్ నుండి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు బైకు ర్యాలీ నిర్వహించారు. ఆత్మీయ సమావేశంలో గజమాలతో కాకర్ల సురేష్ చంచల బాబు యాదవ్ గారిని ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామాల వారిగా నాయకులు శ్రీ కాకర్ల సురేష్ గారిని పరిచయం చేసుకుంటూ శాలువా పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొబ్బూరి వెంగళరావు ఉదయగిరి మాజీ సర్పంచ్ ఎస్ కే రియాజ్ మాజీ జడ్పిటిసి సభ్యులు కలివేల జ్యోతి మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి ఎల్సీ రమణారెడ్డి దేవ ప్రసన్న ముట్టుకుంద వెంకటరెడ్డి ప్రభాకర్ వేగుపాటి రామయ్య సందాని బొబ్బలి శ్రీనివాసులు మతకాల శ్రీనివాస్ యాదవ్ లోకసాని రవికుమార్ రెడ్డి బత్తిన వెంకటేశ్వర్లు ఆంద్రా పరంధామిరెడ్డి అబ్రహం చీపినాపి రాగయ్య కర్ణాటక కొండలరావు గడ్డం వెంకటేశ్వ-ర్లు అడుసుపల్లి వెంకటసుబ్బయ్య కొండాపురం మాజీ జడ్పిటిసి సభ్యులు దామ మహేశ్వరరావు జనసేన నాయకులు ఉదయగిరి ఇన్చార్జి రాష్ట్ర కమిటీ నెంబర్ బోగినేని కాశీ రావు జిల్లా కార్యదర్శి ఆలూరు రవీంద్ర ఉదయగిరి మండల అధ్యక్షులు కొల్లూరు సురేందర్ రెడ్డి ఉదయగిరి నాయకులు కుర్ర కృష్ణ యాదవ్ సీతారాంపురం మండల అధ్యక్షులు శ్రీనివాసులు ఉదయగిరి మండల నాయకులు పసుపులేటి తిరుపతయ్య ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసైనికులు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్ లో తదితరులు ఉన్నారు.

# వాలంటీర్లు సమన్వయం పాటించండి

**ఉదయగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి**



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు ఏర్పాటు చేసిన వాలంటీర్లు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంలో సమన్వయం పాటించాలని, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల పంపిణీలో ఎటువంటి లోపం లేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. వాలంటీర్లపై చర్యలు తీసుకుంటున్నారని సమాచారం తెలిసి పలువురు వాలంటీర్లు రాజీనామాలకు సిద్ధమ-య్యారని, కానీ వారందరికి ఒక్కటే చెబుతున్నామని, ప్రభుత్వం అందచేసే సామాజిక పించన్లు, ఇతర కార్యక్రమాలకు వారి సహకారం అవసరం కావడంతో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని, ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటామని, మీ విధులను మీరు నిర్వహించుకోవాలని సూచిస్తున్నామని అన్నారు. జగనన్న అందచేసిన సంక్షేమపథకాల నగదు తప్పకుండా ఆయా లబ్దిదారుల ఖాతాలకు జమ అవుతుందని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కొంత ఆలస్యం జరగవచ్చునని, ప్రతి ఒక్కరికి తప్పకుండా సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదు వారి ఖాతాల్లో జమ అవుతుందని అన్నారు.

# జగనన్న ప్రభుత్వంతోనే రాష్ట్రానికి భవిష్యత్తు :ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.

**ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం.**







**మెట్ట ప్రాంత అభివృద్ధి మా బాధ్యతగా తీసుకున్నాం**
**సంక్షేమాభివృద్ధికి రూ.18.78 కోట్లు.**
**చిన్నమాచనూరు పంచాయతీలో విజయీభవయాత్ర**

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): ఐదేళ్ల జగనన్న పాలనలో రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉందని, ప్రజలందరికి సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరిని ఆర్థికాభివృద్ధి దిశగా ప్రోత్సహించారని, జగనన్న ప్రభుత్వంలోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం మర్రిపాడు మండలం చిన్నమాచనూరు పంచాయతీ పరిధిలోని కదిరినేనిపల్లి, నెర్ధనంపాడు, పోలిరెడ్డిపల్లి, చిన్నమాచనూరు గ్రామాల్లో సర్పంచ్ కటకం నరసింహారావు, గుంటుపల్లి రమేష్ నాయుడు, ఒంగోలు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేకపాటి విజయీభవయాత్రను నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనన్న ఎంతో అవసం-మని షన్నారు. గత ప్రభుత్వాల హయాంలో దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు జగనన్న పాలనలో ఎన్నడూ ఊహించని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మార్చి ఉత్తమ బోధనతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేశా-రన్నారు. ఈ పంచాయతీ పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డీబీటీ, నాన్ డీబీటీ రూపంలో 4875 మంది లబ్దిదారులకు రూ.18.79 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు. జగనన్న లే అవుట్ ద్వారా 39 మంది ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరిగిందని, స్వంత స్థలం కలిగిన వారికి 11 మంది మంజూరు చేశామని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా 2 దేవాలయాల నిర్మాణాలకు రూ.20 లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 8 అభివృద్ధి పనులకు రూ.40లక్షలు అందచేశామని అన్నారు. 236 మంది రైతులకు 403 ఎకరాల్లో రైతుల సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ పంచాయతీల్లోని గ్రామాలకు ఐదు ఆర్ఓ ప్లాంట్లు కోరి ఉన్నారని, వాటిని తప్పక ఏర్పాటు చేస్తామని వివరించారు. గ్రామాలలో అవ-సరమైన సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, సైడు కాలువల నిర్మాణాలతో పాటు శ్మశానవాటికల మౌళిక సదుపాయాల కల్పన తదితర పనులన్నింటిని పూర్తి చేస్తామని అన్నారు. నెర్ధనంపాడు, పోలిరెడ్డిపాడు చెరువులకు కాలువ నిర్మాణంతో కదిరినేనిపల్లి చెరువుకు హైలెవల్ కాలువ ద్వారా నీటి సరఫరా అన్నింటిని మా బాధ్యతగా తీసుకుని పూర్తి చేస్తామని హామి ఇస్తున్నామని అన్నారు. మర్రిపాడు మెట్ట ప్రాంత అభివృద్ధికి మేకపాటి కుటుంబం ఎంతో చేసిందని, విద్యాభివృద్ధి కోసం స్వంతస్థలాలను అందచేశామని, కృష్ణాపురంలోఏర్పాటు చేసిన నవోదయ విద్యాలయం నుంచి 200 మంది కలెక్టర్లు, ఉన్నతస్థాయి ఉద్యోగాలు పొందిన వారున్నారు. హైలెవల్ కెనాల్ ఏర్పాటుకు మేకపాటి కుటుంబం ఎంతో శ్రమించిందో మీ అందరికి తెలుసునని, తప్పకుండా రానున్న ఎన్నికల్లో పూర్తి చేస్తామని వివరించారు. రెండు నెలల్లో ఎన్నికలు రానున్నాయని, మీ భవిష్యత్తును ఎవరి చేతుల్లో పెడతారో ప్రజలే నిర్ణయించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధిలోకి వచ్చారని, విద్యా వ్యవస్థలో సంస్కరణలకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందని, ఇలాగే సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుక ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అధికారం కోసం ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు పొత్తులు పెట్టుకుని మీ ముందుకు వస్తున్నారని, మన జగనన్న ప్రజలతో మాత్రమే పొత్తు పెట్టుకుని సంక్షేమ పాలన సాగిస్తారని, మీ ఇంట్లో సంక్షేమం జరిగితేనే ఓటు వేయాలని అడుగుతున్నామని, ప్రతి ఒక్కరూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్దంగా ఉండాలని

# 20వ డివిజన్ షార్ కాలనీ ఏపీఆర్ ఆర్మీ ఇంటింటా ఎన్నికల ప్రచారం

**రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ఆదేశాలతో ప్రచార కార్యక్రమం**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 20వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో నెల్లూరు రూరల్ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏపీఆర్ ఆర్మీ కమిటీ సభ్యులు, 20వ డివిజన్ ఇన్చార్జ్ తాళ్లూరు సురేష్ బాబు ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి విజయాన్ని ఆకాంక్షిస్తూ గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. 20వ డివిజన్లోని కొండాయపాలెం షార్ కాలనీ ప్రాంతంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థులుగా వైఎస్ఆర్సీపీ నుంచి పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి, వేణుంబాక విజయసాయి రెడ్డిగార్లను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఏపీఆర్ ఆర్మీ కమిటీ సభ్యులు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఒక మొక్కను, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలిపే కరపత్రాలను స్థానిక ప్రజలకు అందిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ ఆర్మీ కమిటీ





సభ్యులు వై.వీ రెడ్డి, యం శ్రీధర్ బాబు, అల్లా బక్షు, ఇక్బాల్, ఖలీల్, సింహారెడ్డి, రాష్ట్ర మహిళా నాయకులు పెరుమాళ్ళ పద్మజ యాదవ్, మాజీ కార్పొరేటర్ వేల్పుల రజిని, జిల్లా క్రిస్టియన్ సెల్ మహిళ అధ్యక్షురాలు షాలిని, జిల్లా మహిళ నాయకురాలు శైలజ యాదవ్, అనితరెడ్డి, ఆదిలక్ష్మి, అనుపమ, నాయకులు ఇస్మాయిల్, జిలాని, మహమ్మద్, క్లస్టర్ -2 ఉపాధ్యక్షులు దువ్వూరు భాస్కర్ రెడ్డి, డివిజన్ వైఎస్ఆర్సీపీ నాయకులు కొండూరు దిలీప్ కుమార్ రెడ్డి, షేక్ ర-సూల్, కట్ట ఏడుకొండలు, రాజా, ప్రసన్నమ్మ, సువార్తమ్మ, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరిలోని బాలాజీ నగర్ కోళ్ల వీధి తదితర ప్రాంతాలలో గురువారం గడపగడపకు కార్యక్రమం వైఎస్ఆర్సిపి నాయకులు రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అలాగే ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి చేసిన పథకాలను గురించి వివరిస్తూ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా రాజగోపాల్ రెడ్డి గారిని గెలిపించాలని కోరుతూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు అడుగు అడుగున రాజగోపాల్ రెడ్డి గారికి పూలతో స్వాగతం పలుకుతున్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గానుగ పెంట ఓబుల్ రెడ్డి శకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర రెడ్డి మాజీ కొటాలపల్లి సొసైటీ అధ్యక్షులు వినయ్ రెడ్డి మూలె సుబ్బారెడ్డి వోక్స్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్సి ఎస్థాని వెంగల్రెడ్డి వీరారెడ్డి హక్కుల రెడ్డి



శ్రీనివాసులు రెడ్డి ఉదయగిరి ఉపసర్పంచ్ ముత్తుజా హుస్సేన్ ఎంపీటీసీ తిరుపతయ్య భాష వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు

# తూప్రాన్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ అస్తగతం

**ఏకగ్రీవంగా మామిండ్ల జ్యోతి ఎన్నికైనట్లు ప్రకటించిన ఆర్డీవో**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : గత రెండు





నెలలుగా కొనసాగుతున్న తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ పదవి ఎట్టకేలకు గురువారం ముగిసింది ఆర్డీవో జయ చంద్ర రెడ్డి అధ్యర్యంలో నిర్వహించిన ఎన్నక లో 10 మంది కౌన్సిలర్లు తో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు. తూప్రాన్ మున్సిపల్ ఛైర్పర్సన్ గా గా 4వ వార్డు సభ్యురాలు మామిండ్ల జ్యోతీ కృష్ణ ను కౌన్సిలర్ 7 వా వార్డు కౌన్సిలర్ జిన్నా భగవాన్ రెడ్డి బలపర్చగా 16 వా వార్డు కౌన్సిలర్ కోడిప్యాక నారాయణ గుప్త ఆమోదించారు. దీనితో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో జయ చంద్రా రెడ్డి ప్రకటించారు. అనంతరం ఆర్డీవో సమక్షంలో ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం నిత్యం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతి పథకాలకు అర్హులైన అందరికీ చేరేలా కృషి చేస్తానని అన్నారు. నమ్మి మద్దతు ఇచ్చిన ప్రతి కౌన్సిలర్లకు కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేకంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యపాత్ర పోషించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే తూప్రాన్ మున్సిపల్ పీఠం పై కన్నేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పది మంది కౌన్సిలర్లు తో కలిసి మంతనాలు జరిపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను కల్పించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో లో కాంగ్రెస్ పార్టీ లో చేరి మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్ పై అవిశ్వాసం పెట్టి నెగ్గిన విషయం తెలిసిందే. కాగా నూతన మున్సిపల్ చైర్మన్ పదవి కోసం క్యాంపు రాజకీయాలు నిర్వహించి అందరినీ ఏకడాటిపై నడిపించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పంతం నెగ్గించుకున్నారు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ పదవినీ కాంగ్రెస్ కైవసం చేసుకునేందుకు ఆయన తీవ్ర కృషి చేశారు.

# బిజెపి లోకి నాగారం చైర్మన్ చంద్రారెడ్డి రావడాని కీ స్వాగతం పలికినా నాగారం బిజెపి సీనియర్ నాయకులు.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి బీజేపీ పార్టీ లో చేరాలనుకున్న విషయం తెలుసుకున్న నాగారం బీజేపీ సీనియర్ నాయకులు మాల్ రెడ్డి సతీష్ రెడ్డి గంధ్ర కమలాకర్ వినయ్ రెడ్డి మరియు అఖిల్ కలిసి బీజేపీ లోకి నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రారెడ్డి రావడంన్ని స్వాగతిస్తున్నామని, ప్రజల మనిషిగా, గెలుపుకు చిరునామాగా చెంద్రారెడ్డీ కీ మద్దతు తెలుపుతున్నానని రాబోయే రోజుల్లో అందరం కలిసి పార్టీ సిద్ధాంతలకు అనుకూలంగా క్రమశిక్షణతో పని చేద్దాం అని ప్రజా సమస్యల మీద పోరాటం చేసి ప్రజల సమస్యలను తీర్చడానికి ముందుంటామని అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో తప్పకుండ మల్కాజ్గిరి సీటు బిజెపి గెలవాలని ,అలాగే కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేద్దామని తెలిపారు.

# పోషక ఆహారాలు ఎక్కువగా తీసుకోవాలి

**ఐసీడిఎస్ అధికారి -హేమ భార్గవి**



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మహిళలు గర్భవతులు అందుబాటులో ఉండే పోషకవిలువలు గల ఆకు కూరలు,చిరుదన్యాలు, పండ్లు తీసుకోవాలని ఐసీడిఎస్ అధికారి హేమభార్గవి అన్నారు. గురువారం మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామంలోని రెండవ అంగన్వాడీ కేంద్రం లో నిర్వహించిన పోషన్ పక్వాడా కార్యక్రమం ను నిర్వహించగా ఈ కార్యక్రమం లో ఐసీడిఎస్ అధికారి హేమభార్గవి ముఖ్య అతిధిగా పాల్గొని పలు సూచనలు చేశారు. అనంతరం గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అక్షర అబ్యాసం నిర్వహించారు. ఫ్రీ స్కూల్ పై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ సక్కుబాయ్, కార్యదర్శి సత్యనారాయణ మరియు మండలం పరిధిలొని అంగన్వాడీ టీచర్లు గర్భవతులు పాల్గొన్నారు.

# మానస సరోవర పిరమిడ్ క్షేత్రాన్ని దర్శించిన -తెలంగాణ బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా మానస సరోవర పిరమిడ్ క్షేత్రాన్ని దర్శించిన తెలంగాణ బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ విజయవాడలో మానస సం-ోవర పిరమిడ్ క్షేత్రాన్ని రామ్ రెడ్డి గారు ఎంతో సుందర వందనంగా తీర్చిదిద్ది ప్రకృతి సిద్ధమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పరచి ధ్యానం యొక్క విలువను, పత్రీజీ గారి ఆశయాలను నేటి భావితరాలకు మార్గదర్శకాలుగా ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నారని అందుకు మానస సరోవర పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ రామ్ రెడ్డి గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మానస సరోవర పిరమిడ్ క్షేత్రాన్ని దర్శించిన తెలంగాణ బీసీవై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ అబ్బా డి బుచ్చిరెడ్డి, అందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్రారం దేవదాస్, ఎల్లారెడ్డి



నియోజకవర్గము ఇన్చార్జ్ పెద్ద గొల్ల జై కుమార్, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ న్యాయవాది సాయి కృష్ణ యాదవ్ మరియు ప్రముఖ నాయకులు.

# ఇటీవల మరణించిన కుమార్ సుదర్శన్ కుటుంబానికి బియ్యం అందజేసిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ పరిధిలోని పికె రామయ్య కాలనికి చెందిన కుమార్ సుదర్శన్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది గురువారం రోజున దిశ దినకర్మ కార్యక్రమం జరుగుతుండగా సుదర్శన్ కుటుంబానికి సేవ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యుల సహకారంతో గురువారం రోజున బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేసినట్లు అధ్యక్షులు మల్లేష్ తెలిపారు మృతి చెందిన కుమార్ సుదర్శన్ కు బార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు బాధిత కుటుంబ సభ్యులకు బియ్యం అందజేసిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మల్లేష్ అన్న కు మరియు ఫౌండేషన్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాట్లు కుమార్ సుదర్శన్ కుటుంబ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ధనంజయ, సింధు సాగర్, సురేష్ బాగ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రయాణికులకు ఇబ్బందిగా ఉన్న అంబులెన్లను తొలగింపు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, పోలీస్ స్టేషన్ ప్రహరి గోడ ప్రక్కన నిలిపి ఉంచే అంబులెన్స్ వాహనాలను పోలీసులు గురువారం అక్కడినుండి తరలింప చేశారు గత కొన్ని సంవత్సరాలుగా దాదాపుగా ముప్పై అంబులెన్సులు వాహనాలను నిలిపి ఉంచడం కారణంగా పక్కనే ఉన్న బస్ స్టాప్ ఉండి కూడా వాడుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. అలాంటప్పుడు అంబులెన్సు రద్దీ ఉండడంతో ఉన్నత అధికారులు చొరవ చూపి అంబులెన్లను అక్కడి నుండి తొలగించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనికి చెందిన శివరాత్రి కనకయ్య గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు చేతి వేళ్ళు కోల్పోవడంతో మెరుగైన వైద్య కోసం హాస్పటల్ లో చికిత్స పొందుతూ సహాయ నిధి కోసం కోసం దరఖాస్తు చేసుకోగా గురువారం రోజున 31200 రూపాయల చెక్ ను శివరాత్రి కనకయ్య కూతురు ఆలకుంట లక్ష్మికి అందజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు మల్లేష్ మాట్లాడుతూ బాధితుడు కనకయ్య సీఎం రిలీఫ్ ఫండ్ రావడం కోసం కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కి మా రెండో వార్డ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పెనుగొండ తిరుపతి పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా: మంత్రిని కలిసిన అయ్యప్ప భక్తులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి లోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ పునా: ప్రతిష్టాపన వేడుకలకు హాజరుకావాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను దేవాలయ కమిటీ సభ్యులు గురువారం కలిశారు. ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు జరిగే ప్రతిష్టాపన వేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీశైలం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, కోశాధికారి సాగర్ పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణంలో ఇలాంటి ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయాలను ప్రతిష్ట చేయడం మంచిదేనని మంత్రి అభినందించారు.

## డిగ్రీ కళాశాలలో వినియోగదారుల అవగాహన సదస్సు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ ఆందోని డిగ్రీ కళాశాలలో వినియోగదారుల అవగాహన సదస్సు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిసిఐసి చైర్మన్ వేణుగోపాలకృష్ణ పాల్గొని వినియోగదారుల హక్కుల బాధ్యతల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు చదువుకునే వయసు నుండి వినియోగదారుల అవగాహన గురించి తెలుసుకోవాలని వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు అలాంటప్పుడు హక్కులు బాధ్యతలు గురించి విద్యార్థులు తెలుసుకొని ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జోహార్ అధ్యాప కులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ తమ్ముడు సైలెందర్ నివాళులు అర్పించిన మంత్రి ఎమ్మెల్యేలు



వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తమ్ముడు సైలెందర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమనికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణ రావు, ఎసిపి రమేశ్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ హజరై సైలెందర్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు..

## 3వ తరగతి విద్యార్థిపై విరిగిన బెత్తం

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న కొంతమంది టీచర్లు విద్యార్థులపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఆర్ ఎఫ్ సీ ఎల్ లోని ఓ కార్పొరేట్ పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థినిని చితకబాదిన ఘటన మరువకముందే మార్కండేయ కాలనీలోని మరొక కార్పొరేట్ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు ఘర్షణపడి ఓ విద్యార్థిడికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలు మరువకముందే ఎల్.బీ నగర్ లోని మరో ప్రైవేట్ పాఠశాలలో ఓ టీచర్ 3వ తరగతి విద్యార్థి మేకల పునీత్ ను చితకబడడంతో చేతులు వీపు పైన గాయాలయ్యాయి. దీంతో ఈ విషయాన్ని విద్యార్థి తన తల్లిదండ్రులకు చెప్పడంతో పా-ఠశాలకు వచ్చి యాజమాన్యాన్ని విద్యార్థి తల్లిదండ్రులు నిలదీశారు. దీంతో విషయం తెలుసుకున్న %చీూఖ×% విద్యార్థి సంఘం నాయకులు దుర్గాప్రసాద్ పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. వెంటనే పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామగుండంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బాధ్యులైన విద్యాశాఖ అధికారులతో పాటు పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిసినా నాగారం శ్రీనివాస్ రెడ్డి.





**మేడ్చల్ కాంగ్రెస్స్ హస్తం గతం రేవంత్ రెడ్డి తో నాగారం కాంగ్రెస్ అద్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి.**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం : మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ లు, బ్లాక్, మండల, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈరోజు జూబ్లీహిల్స్ లోని మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గంలో రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిర్వహించిన సమీక్షా సమావేశంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, పట్నం సునీత మహేందర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పాటుపడుతామని, ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మిగితా పార్టీల కంటే అధిక మెజారిటీ తొ గెలిపించారని ఆహోర్నిషలు పాటుపడుతామని నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, దమ్మాయిగూడ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప రామారావు, కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోల్ల కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డిపాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఆర్ జె సి కృష్ణ



ఖమ్మం వాస్తవ తెలంగాణ :చలివే%శీ%ద్రం ను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ స్థానిక ట్రంక్ ప్రాంతం లోని ఆర్జేసి కళాశాల సమీపంలో ఫోర్ వీలర్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేం ద్రాన్ని ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తి ని తీర్చేందుకు చలివే%శీ%ద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న సొసైటీ వారినిఆయన ఈ సందర్భంగా అభినందించారు. అసోషియన్ బాధ్యులు ఇటువంటి కార్యక్రమాలను భవిష్యత్ లోనూ కొనసాగించాలని కృష్ణ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హరినాథ్, కేసగాని రవి, పొన్నూరు లక్ష్మణ్,కెవి చారి,బుజ్జి,భాస్కర్, ఇబ్రహీం,ఎస్. కె.పాషాతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ మార్చ్ ,21 వాస్తవ తెలంగాణ :న్యూస్:విద్యార్థులకు విద్యతో పాటు వారిలో దేశభక్తిని పెంపొందించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ సాయినగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాఖ్యన్ ప్లే స్కూల్ ను గురువారం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వరప్రసాద్ రెడ్డి, మధుసాగర్, సత్యనారాయణ గౌడ్, అనిల్ రెడ్డి, కొండల్, సతీష్, స్కూల్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**రజక సంఘం. బీసీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలో జ్యోతి నగర్ దోబిఘాట్లో ఏర్పాటుచేసిన వీరనారి సబండ వర్గ ఆశ జ్యోతి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దోబీ ఘాట్ రజక సంఘం మల్కాజ్గిరి నియోజకవర్గం బీసీ కులాల ఐక్యవేదిక డిమాండ్ పది రోజుల క్రితం జ్యోతి నగర్ ధూబిగాట్లో ఏర్పాటు చేసిన సాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు ఈ విషయంపై గతంలో మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి గారిని మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారు జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ ఎమ్మార్వో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గార్లకు చాలా సార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది వాళ్లు అప్పటినుంచి సానుకూలంగా స్పందించడం జరిగింది. పది రోజుల క్రితం మున్సిపల్ డి సి కార్పొరేటర్ ఎమ్మెల్యే గారిని కలవడం జరిగింది వాళ్లు ఐలమ్మ విగ్రహానికి సానుకూలంగా స్పందిస్తూ లీటర్పై సంతకాలు చేసి ఇవ్వడం జరిగింది పది రోజుల క్రితం ఏర్పాటు చేసిన చాకలి అయిన మా విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం జరిగింది. ఈ విషయంపై జ్యోతి నగర్ దోబీ ఘాట్ రజక సంఘం మల్కాజ్గిరి నియోజకవర్గం బీసీ సంఘాల ఐక్యవేదిక మండిపడ్డాయి తెలంగాణ తల్లిగా భావించే ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయం ముందు



మల్కాజ్గిరి పి.ఎస్ ముందు బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది. ఈ విషయంపై మున్సిపల్ డి సి గారు సిఐ గారు సానుకూలంగా స్పందించి దుండగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు లేనియెడల ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రస్తామని రజక సంఘాలు బీసీ కులాల ఐక్యవేదిక అన్ని ఆల్ పార్టీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక మల్కాజ్గిరి నియోజకవర్గం అధ్యక్షులు కామల్ల ఐలన్న ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి రజక సంఘం అధ్యక్షులు పి పాండు ప్రధాన కార్యదర్శి ముదిగొండ లక్ష్మణ్ జాయింట్ సెక్రెటరీ కాసర్ల నాగరాజు పి లక్ష్మీనారాయణ, ఆర్ యాదగిరి, వి ప్రవీణ్ వై యాదగిరి కే శ్రీకాంత్ బీసీ సంఘ నాయకులు ఒగ్గు చంద్రశేఖర రావు కరణం గోపి కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఏ కష్టం వచ్చినా ఆదుకుంటాము పొంగులేటి మాధురి





**- ఆపదలో అండగా ఉంటాం**

**- ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి సతీమణి మాధురి**

ఖమ్మం వాస్తవ తెలంగాణ: గడప గడపకూ గ్యారెంటీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు గడప గడపకూ అందుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స-తీమణి పొంగులేటి మాధురి పేర్కొన్నారు. ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆదుకుంటామని ఆపదలోనూ తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడు, తెల్దారుపల్లి, మద్దులపల్లి, పొన్నేకల్, తల్లంపాడు, కొండాపురం, చింతపల్లి, అరెకోడు తండా, అరెకొడు, అరెంపుల, బారుగుడెం, గొల్లగూడెం తదితర గ్రామాలను గురువారం ఆమె సందర్శించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చనిపోయిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన న్యాయం చేకూర్చే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకుంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్, బండి జగదీష్, తమ్మినేని నవీన్, ఏనుగు వెంకట్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, కర్లపూడి భద్రకాళి , ఏటుకూరి సుధాకర్, మెండె వెంకటేష్ యాదవ్, ముత్యం కృష్ణ రావు, నల్లపునేని కౌశిక్, అంజయ్య, గురు నారాయణ

# ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గా వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ ఎన్నిక

ఆర్మూర్ మార్చ్ 21, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ మున్సిపల్ చైర్పర్సన్ గా 23వ వార్డు కౌన్సిలర్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ ఆర్మూర్ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. దాదాపుగా 76 రోజులుగా కోన సాగుతున్న చైర్మన్ పదవి ఎన్నికకు తెరదించుతూ అవిశ్వాస తీర్మానంతో చైర్మన్ పదవి కోల్పోయిన పండిత్ వినిత పవన్, స్థానంలో ఆర్మూర్ బల్దియా పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకొని వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక గురువారం రోజు ఆర్మూర్ ఆర్డిఓ రాజా గౌడ్ అధ్యక్షతన కొనసాగింది. ఎన్నిక ప్రక్రియ ప్రారంభం కాగానే వన్నెల్ దేవి లావణ్య నామినేషన్ ఒకటి దాఖలు అయిందన్నారు. నామినేషన్ల స్వీకరణకు ఐదు నిమిషాలు సమయం కేటాయించగా మిగతా నామినేషన్లు రాలేదన్నారు. దీంతో 23వ వార్డు కౌన్సిలర్ వన్నెల్ దేవి లావణ్య ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టుగా ఆర్టీవో రాజాగౌడ్ ప్రకటించారు.చైర్పర్సన్ గా ఎన్నికైన వన్నెల దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ లను డీసీసీ ప్రెసిడెంట్



మానాల మోహన్ రెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు

# రాయల నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేసిన మున్నూరు కాపు నాయకులు

కూసుమంచి వాస్తవ తెలంగాణ :రాయల నాగేశ్వ-రరావు గారికి శుభాకాంక్షలు తెలియజేసిన మున్నురు కాపు రాష్ట్ర అధ్యక్షులు కోండా దేవయ్య ది.21.03.2024 తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన రాయల నాగేశ్వ-రరావు గారిని మున్నురు కాపు రాష్ట్ర అధ్యక్షులు కోండా దేవయ్య గారు హైదరాబాద్ లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శు భాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు రాజరాజేశ్వరి అమ్మవారి చిత్రపటాన్ని రాయల నాగేశ్వరరావు గారికి బహుకరించారు.



# గూడూరు టౌన్ అండ్ రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం

ప్రత్యేక వర్తమానం అందించిన గూడూరు థీమ్ బైబిల్ కాలేజి ఫౌండర్ పాస్టర్ బక్కా రత్నశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ తిరుపతి పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ గూడూరు, వాస్తవ తెలంగాణ :గూడూరు టౌన్ అండ్ రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం నేడు గూడూరు మండలంలోని తిప్పవ-రప్పాడు గ్రామం లోని అపొస్థలుల చర్చి ప్రాంగణం నందు నిర్వహించబడినది. ఈ సమావేశంలో పలువురు దైవ సేవకులు వారి కుటుంబ సభ్యులు అనేకమంది క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరుకు చెందిన థీం బైబిల్ కాలేజ్ ఫౌండర్ పాస్టర్ బక్కా రత్న శేఖర్ గారు , దేవుని సేవలో దైవ సేవకుల పాత్ర గురించి దేవుని సువార్త గూర్చి అద్భుతమైన వాక్య సందేశమును తన సాక్ష్యమును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరియు తిరుపతి పార్లమెంట్ టీడీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ పాల్గొనగా, అయనను పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అసోసియేషన్ ఏర్పడిన 13 సంవత్సరముల నుండి అసోసియేషన్ ద్వారా దేవుని కార్యక్రమాలు, సువార్త కార్యక్రమాలు మరియు పలువురు పేద క్రైస్తవులకు సహాయ సహకారాలు అందిస్తూ చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. ఈ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు మునుముందు దేవుని నామానికి ఘనత తెచ్చే విధంగా




ఇంకా విస్తారంగా జరగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ సమావేశంలో చెన్నూరు గ్రామ మాజీ సర్పంచ్ తోడేటి శివకుమార్, గూడూరు పట్టణ ఎస్.సి. సెల్ అధ్యక్షుడు పల్లి కోటేశ్వరరావు, గూడూరు టౌన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేల్పుల ప్రభుదాస్, అసోసియేషన్ సభ్యులు డేవిడ్ రాజు, కొర్నేలి, జయరాజ్, ఆనందరావు, రమేష్, విజయకుమార్, నాగరాజు, శ్రీనివాసులు, విజయ్ మరియు పలువురు దైవ సేవకులు వారి కుటుంబ సభ్యులు, అపొస్థలుల చర్చి సంఘస్థులు, గూడూరు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ శిబిరాల కార్యక్రమాలు



ఆర్మూర్ మార్చ్ 21, వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆర్మూర్ డివిజన్లోని గోవింద్ పెట్, ఫతేపూర్, పిప్రి గ్రామాలలో ప్రారంభమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్మూర్ కి సంబందించిన ఎన్ఎస్ఎస్ వేసవి కాల ప్రత్యేక శిబిరాలు చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నాయని, నేడు గోవింద్ పెట్ గ్రామంలో నేడు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కథల రూపంలో వివిధ అంశాలను బోధించడం జరిగిందనీ ఫతేపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టారనీ అట్లాగే గ్రామంలో వివిధ సామాజిక అంశాలపై ర్యాలీ నిర్వహించారు,, పిప్పిరి గ్రామంలోని ఎన్ఎస్ఎస్ శిబిరంలోని



విద్యార్థినులకు ఉర్దూ భాష పైన కళాశాల అధ్యాపక బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారనీ అట్లాగే మధ్యాహ్న కాలంలో అంతర్జాతీయ జల వనరుల దినోత్సవం సందర్భంగా భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస బాబు విద్యార్థినులకు నీటి వనరుల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు ఆ తర్వాత విద్యార్థులకు వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహించారనీ ఎన్ఎస్ఎస్ శిబిరాల ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, యాదగిరి, అనిత పవర్ మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి వేణుగోపాలస్వామి లు తెలియజేశా-రు.

# ప్రాణాలైనా అర్పిస్తాం ఆర్డిటి సంస్థ లైసెన్సులు రెన్యువల్ చేయిస్తాం

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడితెస్తాం. ఎం కొట్టాల సిడిసి సభ్యులు.**

ఆలూరు మార్చి 21 వాస్తవ తెలంగాణ న్యూస్:- కర్నూలు




అనంతపురం జిల్లాలలో పేద బడుగు బలహీన వర్గాల వారికి చేయ-ూతనిస్తూ వారికి ఆశ్రయం కల్పిస్తున్న ఆర్డిటి సంస్థకు విదేశాల నుండి వచ్చే విరాళాల సొమ్ము వారికి చేరుకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యువల్ చేయకుండా ఆలస్యం చేయడంతో ఆ సంస్థ మూతపడే సమయం ఆసన్నమైనది. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి 31-3-2024 వ తేదీ లోపల ఆర్డిటి సంస్థకు సంబంధించిన లైసెన్స్ పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవల్ చెయ్యకపోతే రాయలసీమ జిల్లాలకు ,కరువు జిల్లాలకు కల్పతరువు గా నిలిచిన ఆర్డిటి(రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ) సంస్థ చేస్తున్న సేవలన్నీ పే %ం% యూజ్ పద్ధతిలో మారడానికి అవకాశమున్నది. తద్వారా సంస్థలో పనిచేస్తున్న 500 మంది ఉ ద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోవడమే కాకుండా, సంస్థ నుండి లబ్ధిపొందుతున్న ప్రతి పేదోడు మరింత పేదోడిగా మారి పూట గడవడం కూడా కష్టంగా మారనున్నది. పరిమిత కాలం గడువు గడిచిన తర్వాత రెన్యూవల్ కాకపోతే ఎన్నార్ఐ నుండి సంస్థకు విరాళరూపంలో రావాల్సిన నిధులు నిలిచిపోయి ఆర్థికమాంద్యం ఏర్పడే ప్రమాదమున్నది. సంస్థలో పనిచేసే ఉద్యోగులకు కూడా జీతాలు యివ్వ లేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడనుంది.. కావున సంస్థ శ్రేయస్సు ను కోరే మానవత్వం కల్గిన ప్రతి మానవతావాది కలసి వచ్చి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలపై ఓ సైనికుడిలా పోరాడి ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థను కాపాడుకోవాల్సిన ,రక్షించుకోవాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉంది. కావున ఆర్డిటి సంస్థ ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఆర్డిటి సంస్థకు విదేశాల నుండి వస్తున్న విరాళాల నిధులను అందే విధంగా మనమంతా కృషి చేయాలని మొలగవల్లి కొట్టాల ఆర్డిటి సంఘం సి డబ్ల్యూ సి మెంబర్లు మరియు లబ్ధిదారులు ఒకరికొకరు సందేశాన్ని ఒప్పుకుంటూ అందరూ కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చి సంస్థను కాపాడుకుందాం సమస్తను కాపాడుకోలేనప్పుడు మనము బ్రతికి ప్రయోజనం లేదు మన ప్రాణాలైనా అర్పిస్తాం ఆర్డిటి సంస్థను కాపాడుకుందాం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఆర్ డి టి సంస్థ నుండి లబ్ధి పొందిన వారు నడుము కట్టి ముందుకు నడవాలని మొలగవల్లి కొట్టాల ఆర్డిటి సంఘం మరియు లబ్ధిదారులు ప్రతి ఒక్కరిని ముందుకు రావాలని కోరుతున్నారు. ఆలస్యమైతే అమృతం విషయమైనట్లు సమస్త మూతపడే పరిస్థితి ఉంది కావున మనమంతా ఐక్యమత్యంతో ముందుకు నడిచే ఆర్డిటి సంస్థను కాపాడుకుందాం అని వారు ఆర్డిటి శంషు ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా విన్నవించారు.

# సిండికేట్ పేరుతో జోరుగా మద్యమ అమ్మకాలు శాఖ ఎక్కడ?

**మద్యం సిండికేట్ దందా విచ్చలవిడి.**

**పేదోడు కడుపు కొడుతున్న మద్యం సిండికేట్. కూలీ చేసి జీవనం సాగిస్తున్న పేదోడు కష్టాన్ని మద్యం సిండికేట్ నిర్వహకులు దోసుకుంటున్నారు.**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో వ్యాప్తంగా బెల్ట్ షాపులు హద్దు అదుపు లేకుండా వెలుస్తున్నాయి.. మద్యం క్రయ విక్రయాలు చేస్తున్నారు. దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది. బెల్ట్ షాప్ లో మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో, బెల్టుషాపు నిర్వాహకులకు హద్దు లేకుండా అధిక ధరలకు అముతూ మమ్మల్ని ఆపేది ఎవరు అంటూ బెల్టుషాపు నిర్వాహకులకు. పేద కుటుంబం కూలీ చేసి జీవనం సాగిస్తున్న పేదోడు కష్టాన్ని మద్యం సిండికేట్ నిర్వహకులు దోసుకుంటున్నారు. గ్రామంలో హద్దు అదుపు లేకుండా బెల్టు షాపులు నిర్వహణ కొనసాగుతుందంటే, ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ? , గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపులు తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మటం వల్ల గొడవలకు కారణం అవుతున్నాయి. గ్రామాల్లోని కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా, నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో ఉంటున్నారు. గ్రామం లలోకి ఆటో లో సారపాకలో ఉన్న వైన్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి, ఒక మద్యం బాటిల్పై ఎంఆర్పీ రేటు కంటే రూ.10 నుండి 60 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హెూటళ్లు, కిరాణా షాపులు బెల్టు షాపులు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జన ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి, గ్రామాల్లో స్కూల్ దగర రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా, సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా..? పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపులు నిషేధించే శాఖ పని చేయనప్పుడు ఆ శాఖకు జీతాలు ఎందుకని సామాన్య ప్రజలు అంటున్నారు. ప్రజలు ప్రభుత్వానికి చెల్లించే పన్ను రూపంలో నగదును ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగాలకు జీతాలు ఇస్తా ఉంటే ఎక్సైజ్ శాఖ ఎందుకు పనిచేయటం లేదని పలు ప్రజాసంఘాల నాయకులు అంటున్నారు. మద్యానికి బానిసైన కొందరు వ్యక్తులు అనారోగ్యం పాలవడంతో పాటు కుటుంబాలు అప్పుల కొరల్లో చిక్కుకోవడం, గొడవలు వంటి సంఘటనలు జరుగుతున్న గాని ఏమాత్రం బాధ్యత లేకుండా సంబంధించిన శాఖ వ్యవహరించటం హాస్య పదమని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే దారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరుగడానికి మద్యం కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయటం ఏమిటని మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఎండలు బాగా ముదిరినందున ఆలూరు మండల కేంద్రంలో చలివేంద్రలు ఏర్పాటుచేయాలి -సిపిఎం



ఆలూరు మార్చి 21 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు మండల కేంద్రంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలనీ సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం తాలూకా నాయకులు కేపీ నారాయణ స్వామి మాట్లాడుతూ ఆలూరు మండల కేంద్రంలో ఎండలు తీవ్రంగా ఉన్న కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కావున గ్రామపంచాయతీ వారు గుంతకల్ రోడ్డు లో,చెక్ పోస్ట్ వద్ద, బస్సు స్టాండ్ దగ్గర, ఎల్లర్తి రోడ్డు వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రయాణికుల, ప్రజల దహని తీర్చాలని వారు పంచాయతీ కార్యదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షాకీర్, కృష్ణ పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, మార్చి 21 : కాలనీల్లోని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ లక్ష్మీనారాయణకాలనీలోని డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు గురువారం ఎమ్మెల్యేను కలిశారు. ఈసందర్భంగా సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు పూర్తిచేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పేర్కొన్నారు. కాలనీలలో మౌలిక సమస్యలను సత్వరం పరిష్కరించేవిధంగా సమన్వయంతో ముందుకు సాగుతామన్నారు. కాలనీలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరించేవిధంగా చూస్తామన్నారు. కాలనీలలో నీటి, డ్రైనేజీ, రోడ్డు ఇబ్బందులు లేకుండా తగిన నిధులు తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో



కాలనీ వాసులు పాయసం గోపాల్, బొడ్డు రవీందర్, యాదగిరి యాదవ్, శివారెడ్డి, శివకుమార్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028